# భార్యా-భర్త=?

● అనిత వొజ్జల ●

## సమయం ఉదయం తొమ్మిది గంటలు

డైనింగ్ టేబులు ముందు కూర్చొని 'పతియే ప్రత్యక్ష దైవమే...' అన్న పాటను సన్నగా హమ్ చేస్తూ.... నోట్లో ముద్ద పెట్టుకున్న విరజ క్షణంలో వెయ్యోవంతు వేగంతో వాష్ బేసిన్ దగ్గరికి వెళ్ళొచ్చి "సారథీ... ఎక్కడ చచ్చావ్‌రా..." అంటూ గట్టిగా కేకేసింది.

"వస్తున్నా...." అంటూ వంటింట్లో కాఫీ కప్పులు కడుగుతున్న వాడు కనీసం చేతులైనా తుడుచుకోకుండా పరుగెత్తుకుంటూ బయటకొచ్చాడు సారధి అని పిలువబడే ఆమె భర్త కమ్ అసిస్టెంట్ టు సర్వెంటు అండ్ ఆల్ టు హర్! అంటే ఆ ఇంటి యజమాని దగ్గర నుండి పనిమనిషి వరకు చేసే పనులన్నీ అతడే చేస్తాడు. చక్కని గృహిణికి వుండవలసిన పాతివ్రత్య లక్షణాలన్నీ ఈ ఆధునిక భర్త అని పిలువబడే బానిసకున్నాయి.

పరుగెత్తుకుంటూ వచ్చిన అతనికి డైనింగ్ టేబుల్ ముందు తన వైపే సీరియస్‌గా చూస్తున్న ఆమె కనిపించింది.

తను వండిన వంటలో ఉప్పొ ... కారమో ఎక్కువైయుంటుందని అతనికి అర్థం అయ్యింది.

'ఏమైయిందబ్బా...! ఉప్పు... కారం సరిగ్గానే వేసానే... నూనె కూడా ఎక్కువ వెయ్యలేదు... అంతా వంటల పుస్తకంలో చెప్పినట్లుగానే వేసానే ... వెక్కిరించకుండా నోరు మూసుకుని తినొచ్చుగా... అలా చూస్తుందేం... మింగేసేటట్లు ఏమైందో చెప్పొచ్చుగా... పోనీలే... నేనే అడుగుతాను...! అని అనుకొని మెల్లిగా "ఏమైంది విరజా ...!" అని అడిగాడు. ఎంత దాచుకున్నా అతని గొంతులో భయం దాగలేదు.

ఆమె సీరియస్‌గా అతని వైపు చూసింది.

ఒకటి.... రెండు... మూడు క్షణాలు గడిచే కొలది అతనికి టెన్షన్ ఎక్కువైంది. ఆమె మౌనాన్ని అతను భరించలేకపోయాడు.

"పనిలో వున్నాను! ఏం కావాలి?" అన్నాడు మెల్లిగా.

ప్రక్కలోనే బాంబు ప్రేలినట్లు "ఏం... కావాలా?... నాకిక్కడ అన్నం పెట్టి నువ్వక్కడ ఏం చేస్తున్నావ్...! నేను అన్నం తింటున్నప్పుడు వేరే పనులు చేయొద్దని దగ్గరుండి వడ్డించాలని నీకెన్ని సార్లు చెప్పాను...?

"ఇదేంట్రా...! ఇది కూరా...! దీనికన్నా గడ్డి నయం" అని మరో ముద్ద నోట్లో పెట్టుకుని వెంటనే గ్లాసుతో మంచినీళ్ళు త్రాగి "ఏందిబే...! అలా గుడ్లు తేల్చి చూస్తున్నావ్...! కూరలో ఇంత కారం వేసావేం...? నీకెన్ని సార్లు చెప్పినా అర్థం కాదు...! నీకు చెప్పి చెప్పి నాకు విసుగొస్తుంది. నాది చెక్క నోరైతేనా ఎప్పుడో పగిలిపోయుండేది!"

"నీకు తెలివెప్పుడొస్తుందిరా... రాజు గారి గుర్రం రాను రాను గాడిద అయినట్లు నీకు రోజు రోజుకి బుద్ధి తక్కువవుతుంది... ఇంకోసారి సరిగ్గా వండు.... ఛీ... ఛీ.... ఏం మనిషో...! అయినా నిన్నని ఏం లాభం...? తక్కువ ధరకొస్తున్నావని ఆశపడి ప[illegible]లు రాని వాడ్ని పెండ్లి చేసుకోవటం నాది బు[illegible]వ" అంటూ మజ్జిగ పోసుకొని "ఏంట[illegible] బ[illegible]మ్మలా నిలబడ్డావ్! ఆఫీసుకు టైమవుతుంది! కాఫీ తీసుకురా... నోటితో చెప్పే వరకూ ఏ పని చెయ్యాలనిపించదా...? లేక అర్థం కాదా...! గొడ్డును పొడిచినట్టు ప్రతీది వెనక వుండి చెప్పాల్సిందే" అంటూ ఆమె చేతులు కడుక్కుంది.

అతను పరుగున వెళ్ళి టవల్ తెచ్చి అందించాడు.

ఆ మాటలకి అతని కంట్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. హృదయంలో ముల్లులా పొడిచినట్లు తగిలిందా మాట. తలెత్తి రోషంగా ఆమె వైపు చూసాడు. ఏదో అనబోయిన అతని పెదాలు మంత్రం వేసినట్లు ఆగిపోయాయి. అకస్మాత్తుగా ఏదో గుర్తొచ్చినట్లు ఏమీ అనలేని నిస్సహాయత అతన్ని ఆవరించింది. బరువెక్కిన గుండెల్లోంచి బలవంతంగా ఉబికిన కన్నీటిని ఆమె గమనిస్తుందని వెంటనే వంటింట్లోకి వెళ్ళిన సారధి పది నిమిషాల్లో కాఫీ కప్పుతో తిరిగి వచ్చి "విరు! కాఫీ...!" అన్నాడు ఎంతో వినయంగా ఫైవ్ స్టార్ హోటల్ సర్వర్ లెవల్లో...

అప్పటికే ఆరుసార్లు అసహనంగా వేలి గడి

◆◆◆

**తక్కువ ధరకొస్తున్నావని ఆశపడి పని పాటలు రాని వాడ్ని పెళ్ళి చేసుకోవటం నా బుద్ధి తక్కువ.**

◆◆◆

యారం వంక చూసుకున్న విరజ కోపంతో ''నీకు బుద్ధిందు(ట్రా?'' కాఫీ కలపడానికి ఇంత టైమా! నేను ఆఫీసుకు వెడుతున్నాననుకుంటున్నావా? అంగడికా...? అయినా... ఏం(ట్రా... ఊరుకున్న కొద్ది రెచ్చిపోతున్నావ్...! ఇందాకేమని పిలిచావ్! 'వి—రు—నా...? .... విరు...!! 'విరజ' అని పేరు పెట్టి పిలవలేవ్?! ఇంకా నీ మొహానికి

◆◆◆

## చక్కని గృహిణికి ఉండవలసిన పాతివ్రత్య లక్షణాలన్నీ ఆ ఆధునిక భర్తకున్నాయి.

◆◆◆



నిక్ నేమ్ కూడానా...! ఈడియట్! ఇంకోసారలా పిలుస్తే నోటిమీద వాత పెడతా! జాగ్రత్త! వెళ్ళు! లోపలికి తగలడి పని చూసుకో...!'' అంటూ తన కాలుతో కాఫీ కప్పును తన్ని... హై హీల్స్‌ను టక టక లాడించుకుంటూ వెళ్ళిపోయింది విరజ.

ఉబికి వస్తున్న దుఃఖాన్ని అదిమిపట్టి మొహం మీద పడిన కాఫీని తుడుచుకుంటూ క్రింద కూర్చున్నాడు. క్రింద ఒలికిపోయిన కాఫీలో అతని కన్నీటి నీరు కలిసిపోయింది.



## నిర్మాత ఖర్చుమీద....

'వినోద్‌ఖన్నా'కు నిర్మాతను ఎలా ఆర్పాలో బాగా తెలుసనుకొంటా! ఆ మధ్య ఊటీకి షూటింగ్‌కు వెళ్ళినప్పుడు తన కొడుకు 'సాక్షి' రెండవ పుట్టినరోజును, నిర్మాత ఖర్చు మీద భారీగా జరిపాడట. మధ్యాహ్నం చిన్నపిల్లలందరికీ పార్టీ ఇచ్చాడు. సాయంత్రం యువకులకు పార్టీ ఇచ్చాడు. యూనిట్ సభ్యులకు మర్నాటికి కూడా ఆ రాత్రి తాగిన మత్తు దిగలేదట. మత్తెక్కవిదొక్క నిర్మాతకే అయ్యుండమ్మ!

"సారథీ... నే వెడుతున్నా...!" అని బయటి నుంచి వినిపించింది.

మొహం మీద పడిన కాఫీని తుడుచుకుంటూ వెంటనే బయటికి పరుగెత్తి... "విరజా! సాయంత్రం త్వరగా ఇంటికి వస్తావా...?" అని అడిగాడు.

"ఎందుకు" అని అడిగింది మొహం చిట్లించి ... అతని కళ్ళలోని నీటి పొరను గమనించేసరికి ఆమెకు కాస్త బాధ అనిపించింది.

"సాయంత్రం షాపింగ్‌కు వెళ్దామనుకున్నాం. నీకు డ్రెసెస్ కొనాలని" అన్నాడు గుర్తు చేస్తున్నట్లుగా.

"ఓవ్! మర్చేపోయాను! త్వరగా వస్తాలే... వచ్చేసరికి పనంతా చేసుకొని రడీగా వుండు" అంటూ స్కూటర్ స్టార్ట్ చేసి... "ఆ...! మర్చేపోయాను... వంట చేయకు... హోటల్లో భోంచేద్దాం...! నే వెళ్తామరి...!" అంటూ చిరునవ్వు నవ్వి ఆక్సిలేటర్ వేగం పెంచింది.

స్కూటర్ సందు మళ్ళాక "హమ్మయ్య! వెళ్ళేటప్పుడైనా నవ్వింది" అనుకుంటూ లోపలికి వెళ్ళి నిస్త్రాణంగా మంచం పైని వాలిపోయాడు. అప్రయత్నంగా అతడి కళ్ళ నుంచి రెండు నీటి చుక్కలు చెక్కిలి మీదకు జారాయి. ఆ రోజు అంతకు ముందు జరిగిన సంఘటన అతని హృదయాన్ని బాగా కదిలించింది.

నిట్టూర్చి లేచి పనిలో పడ్డాడు.

ఇంటి పనిలో అతనికి కాలమే తెలియలేదు.

సాయంత్రం అయిదు కాగానే బయట స్కూటరాగిన శబ్దం అయ్యింది. తయారవలేదని గుర్తొచ్చి గబగబా బాత్‌రూమ్‌లో దూరి మొహం కడుక్కున్నాడు.

రెండు నిమిషాల తరువాత.

"సారధి డియర్! ఏం చేస్తున్నావ్!" అంటూ లోపలికొచ్చి "అబ్బా! ఎంత ముద్దొస్తున్నావో" అంటూ అతన్ని వెనుక నుంచి కౌగిలించుకొని ముద్దుపెట్టుకొని "గెట్ రెడీ యార్! త్వరగా వెళ్ళాలి" అంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది విరజ.

అరగంట తరువాత ఇద్దరూ తయారయ్యి బయటికి వచ్చారు.

స్కూటర్ స్టార్ట్ చేసి అతన్ని చూసి నవ్వి "కూర్చో" అంది విరజ.

అతడో క్షణం ఇబ్బందిగా చూసి తప్పదన్నట్లు ఆమె వెనుక కూర్చున్నాడు.

కావాలనే స్కూటర్‌ను రాష్‌గా నడపసాగిందామె. కుదుపులకు భరించలేక ఆమె చుట్టు చేతులు వేసాడు.

"ఏయ్ ! సిగ్గుపడతావేం! చాలా బావుంది! అలాగే పట్టుకో!" అంది.

అతనికి కూడా బాగానే వుంది... కానీ.... ఎవరైనా చూస్తారేమోనని సిగ్గు... కాస్త జంకు...

ఆమె వెనక్కి తిరిగి "ఏంటోయ్! సిగ్గుపడుతున్నావ్! సరిగ్గా పట్టుకో" అని అతని బుగ్గ మీద ముద్దు పెట్టుకుంది.

పది నిమిషాల తరువాత స్కూటర్ ఓ షాపు ముందు ఆగింది.

ముందర ఆమె...

వెనుక చేతుల్లో బ్యాగు పుచ్చుకొని అతను...

షరా మామూలే...! షాపింగ్‌లో సెలక్షనంతా ఆమెదే.

ఆ తరువాత...

మళ్ళీ ముందర ఆమె.

వెనుక ప్యాక్ చేసిన పాల్‌థీన్ బ్యాగులతో తలొంచుకుని అతను... స్కూటర్ ఎక్కగానే రయ్యిమని కదిలింది.

గట్టిగా కళ్ళుమూసుకున్నాడతను... తెరిస్తే షాపులోని సేల్స్ బోయ్స్ మొహాలు కనపడతాయని.

అక్కడి నుంచి హోటల్‌కు డిన్నర్‌కు ఆర్డరిచ్చింది.

డిన్నర్ పూర్తయ్యాక ఇంటివైపు దారి పట్టారు.

ఇంటి ముందు స్కూటర్ ఆగగానే గేటు తీసుకొని లోపలికెళ్ళి తాళం తీసాడు సారధి.

"నిద్ర వస్తుంది త్వరగా రా డియర్!" అంటూ బెడ్ రూమ్‌లోకి వెళ్ళింది విరజ.

"వస్తాను! నువ్వు నిద్రపో!" అంటూ ఇంటికి తాళాలు వేసి... మిగిలిన పని చూసుకొని అరగంట తరువాత బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిన సారధికి ఆమె అలసి, ఆదమరచి నిద్రపోతూ కనిపించింది.

ఆ భంగిమలో ఆమెను చూడగానే అతని పెదవులు విడివడ్డయ్...! ఆప్యాయంగా ఆమె నుదుటిని ముద్దుపెట్టుకొని ప్రక్కనే నడుము

◆ ◆ ◆

**ఆమె మౌనాన్ని అతను భరించలేక పోయాడు.**

◆ ◆ ◆

◆◆◆

**ఇంటి పనిలో అతనికి కాలమే తెలియ లేదు.**

◆◆◆

వాళ్ళి త్వరలోనే నిద్రలోకి జారుకున్నాడు.

★★★★

పక్షుల కిల కిలా రావములతో తెల్లారింది. సూర్యుని కిరణాలు వెచ్చగా మొహాన్ని ముద్దాడుతుంటే మెలుకువ వచ్చింది విరజకు...

"సారథీ డియర్! గెటప్! తెల్లారిపోయింది!"

"ఇంకాసేపు పడుకోనీయ్! ప్లీజ్!"

"యూ ఫూల్! లెమ్మని చెబుతుంటే నీక్కాదు" అంది. అప్పటికే కోపంతో ఆమె ముక్కుపుటాలు అదురుతున్నాయి.

వెంటనే స్ప్రింగ్‌లా లేచి "సారీ మేడమ్! గుడ్మార్నింగ్!" అన్నాడతను చేతులు కట్టుకొని.

"నో! నో!"

"హతవిధీ" అన్నాడతను తల పట్టుకొని శిక్షవేస్తుందని.

ఆమె నవ్వును పెదాల మధ్య బిగపట్టి "ఏయ్! ఇంతకు ముందు మాట్లాడిందే నా లాస్ట్ డైలాగ్. నిన్నటి నుంచి ఇరవై నాలుగు గంటల వరకూ నువ్వు స్టాండర్డ్ ఇండియన్ భార్యలా... క్షణం క్రితమే టైమ్ అయిపోయింది" అంది.

"థ్యాంక్స్ గాడ్" అని రిలీఫ్‌గా ఫీలయ్యి "ఇంతకీ నిన్న నువ్వెంత సంపాదించావ్" అన్నాడు.

"ఏం లేదండి! స్కూటర్‌లో పెట్రోలు అయిపోయే వరకూ తిరిగొచ్చాను అంతే"

"స్టాండర్డ్ ఇండియన్ భర్తకు సరిగ్గా సరిపోతావ్‌లే".

"మీరు మాత్రం ఎంత చక్కగా నటించారని నేను తిడుతుంటే మీరెలా భరించారండి... నాకెంత నవ్వొచ్చిందో" అని అతను బాధ పడుతాడని నొచ్చుకొని "సారీ అండి! మీరు బాగా ఫీలయినట్టున్నారు" అంది.

"నో! నాకు అదే బాగా వచ్చింది! ఇట్స్ ఆల్ ఇన్ దిగేమ్" అని నవ్వును బలవంతంగా మొహంలోకి తెచ్చుకున్నా రోజు ఇలాగే వుందాం' అంటుంగదేమోనని గుండెల్లో దడ మొదలయ్యింది.

"ఇంకోసారెప్పుడూ ఇలా చెయ్యకండి! నాకు చాలా బాధేసింది. నేను చెబితే విన్నారు కాదు. వెరైటీ అంటూ... మీ అధికారాలను నాకిచ్చి నా స్థానంలో మీరు ఇంటిపనులు చేస్తే నాకెంత సిగ్గేసిందనుకున్నారు" అంటూ అతని ఒళ్ళో తల దాచుకుంది.

"అవును మరి! ప్రతిరోజు భర్త అన్న అధికారంతో సాధిస్తూ... వేధిస్తూ...అణిచివేసే భర్త వుంటే భార్య ఎంత కష్టపడుతుందో నాకు కూడా తెలియాలి కదా" అన్నాడతను నవ్వుకొని... మనసులో మాత్రం...'ఇంకోసారి ఈ ఆట వద్దు' అని ఆమె అన్నందుకు అతని హృదయం తేలిక అయ్యింది. ఎందుకంటే... ఎంత తన మనసుకు మేలి ముసుగు ధరించినా తనూ స్టాండర్డ్ ఇండియన్ భర్తేగా...

ఆ నవ్వుల ప్రతిధ్వనిలో సారథి మనసులో ఏ మూలో దాగి వున్న ప్రశ్న అకస్మాత్తుగా బయటకొచ్చింది.

అదెప్పటికి అతనికి అర్థం కాని ప్రశ్నే.... అయినా.... గత రాత్రి నుంచి అతని మనసును మరింతగా తొలువసాగింది.

భర్త – (మైనస్) భార్య = ©†®♂ అన్నది తను రోజూ... ఈ ప్రపంచంలో చూస్తున్నదే... అనుభవిస్తున్నదే.

కానీ...

గత దినం అనుభవమైన

భార్య – (మైనస్) భర్త = ? అన్నదే అతనికి సమాధానం లేని ప్రశ్న.

బహుశా ఈ జీవిత కాలంలో అతనికి సమాధానం దొరకదేమో...?!

■

## సుభాషితాలు

1) ఇంకొకర్ని తెలుసుకోవడం 'తెలివి' అయితే, మనల్ని మనం తెలుసుకోవడం 'జ్ఞానం'. మన గురించి మనం తెలుసుకుంటే ఇతరుల్ని చక్కగా అవగాహన చేసుకోగలం. కనుక 'జ్ఞానం' శ్రేష్ఠం.

2) అసూయ లేకుండుట, శుచి, సంతోషము, ప్రియంగా మాట్లడటం, నిగ్రహం, సత్యం, అనాయాసం ఈ గుణాలున్నవాడే ఉత్తమ మానవుడు.

3) సముద్రానికి తరంగాలకీ, బంగారానికి ఆభరణాలకీ, పువ్వుకి సువాసనకీ వున్న సంబంధమే భగవంతునికీ భక్తునికీ మధ్య వున్నది.

4) సాటి మానవుడ్ని ప్రేమించడమే దైవారాధన. ప్రతి రోజునీ ప్రేమతో ప్రారంభించి, ప్రేమతో గడిపి, ప్రేమతో ముగించడమే దైవాన్ని చేరుకునే మార్గం.

5) నీ దృష్టిని ఎల్లప్పుడూ విశాలంగా వుంచుకుంటే, నీ గౌరవం నీవు కాపాడుకున్నట్లు.

6) నిరాడంబరత సత్యానికి చేరువ కాబట్టే నిరాడంబరత గొప్ప అందం.

7) ఎవరైనా నిరాడంబరంగా వుండవచ్చు, కాని నూర్ఖుడుగా మాత్రం కారాదు.

8) మనిషి బుద్ధితో భయాన్ని దూరం చేసుకోవాలి. తపస్సు చేత గొప్ప స్థితిని పొందాలి. గురు శుశ్రూష చేత జ్ఞానాన్ని సంపాదించాలి.

9) సమస్యలు వస్తే గందరగోళపడకు. నువ్వు విజయం సాధించవలసిన పరీక్షలుగా వాటిని భావించి ఎదుర్కో.

10) విద్య అనే మహావృక్షం వేళ్ళు చేదుగాను అది అందించే ఫలం మధురంగాను వుంటుంది.

11) మంచి పనులపైన మనసుంచితే, చెడ్డ పనులు తరలిపోతాయి.

12) కుమ్మరి పురుగు బురదలో తిరిగినప్పటికీ దానికి బురద అంటదు. అదే విధంగా సంసార లంపటాల్లో వున్నప్పటికీ ఆ వాసనలు మనసు కంటకుండా వుండేవాడే వివేకి.

13) నీటితో శరీరం, జ్ఞానంతో బుద్ధి పరిశుద్ధమౌతుంది.

14) పదుగురు తలవంచే చోటున, మనమూ తలవంచడం వినయ లక్షణం.

— ఆర్. విజయలక్ష్మీధనంజయ.